

TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్



WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354



హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-220 | పేజీలు:-4 | గురువారం 23- 07 - 2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM


## అలా చేస్తే బ్రిడ్జి లేదా పవర్ ప్లాంట్‌పై దాడి చేస్తాం

### ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక

- హర్ముజ్ జలసంధిలో ఓడలపై దాడి చేస్తే సహించబోమన్న ట్రంప్
- ఇరాన్ మౌలిక సదుపాయాలపై దాడులు తప్పవని స్పష్టీకరణ
- ప్రపంచ చమురు రవాణాలో హర్ముజ్ జలసంధి అత్యంత కీలకం



అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హర్ముజ్ జలసంధిలో ఎలాంటి దాడులకు పాల్పడినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ అటువంటి - మిగతా 2 లో

## అరెస్ట్ జరగదని స్పష్టం చేసిన ట్రంప్

- నెతన్యాహు అరెస్ట్‌పై యూ-టర్న్.. చట్టపరమైన పరిమితులతో వెనక్కి తగ్గిన న్యూయార్క్ మేయర్!
- నెతన్యాహు అరెస్ట్‌పై వెనక్కి తగ్గిన మేయర్ జోహ్రాన్ మామ్దానీ
- అరెస్ట్ చేసే చట్టపరమైన అధికారం లేదని వివరణ
- ట్రంప్ ప్రభుత్వమే అరెస్ట్ చేయాలని డిమాండ్



ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు న్యూయార్క్ వస్తే అంతర్జాతీయ నేర న్యాయస్థానం (ఐసీసీ) వారెంట్ ఆధారంగా అరెస్ట్ చేస్తానన్న ఎన్నికల హామీ నుంచి న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మామ్దానీ వెనక్కి తగ్గారు. నగర పరిపాలనా రంగానికి అటువంటి అరెస్టులు చేసే స్వతంత్ర చట్టపరమైన అధికారం లేదని న్యాయ సమీక్షలో తేలడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. అయినప్పటికీ నెతన్యాహును 'యుద్ధ నేరస్థుడు'గా అభివర్ణించిన - మిగతా 2 లో

## బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్ట్



- ★ కరీంనగర్‌లోని బండి సంజయ్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్ యత్నం
- ★ హైదరాబాద్ లో గాంధీ భవన్ ను ముట్టించేందుకు బీజేపీ శ్రేణుల యత్నం
- ★ రాంచందర్ రావు సహా పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

కరీంనగర్‌లోని కేంద్ర మంత్రి బండి సంజయ్ కార్యాలయాన్ని - మిగతా 2 లో

## గిగ్ వర్కర్లు, క్యాబ్ డ్రైవర్ల కష్టాలపై కవిత ఆవేదన



- లక్షలాది మంది డెలివరీ వర్కర్లు, ఆటో, క్యాబ్ వర్కర్ల పరిస్థితి దయనీయంగా ఉందన్న కవిత
- ఆదాయం కుటుంబ ఖర్చులకు కూడా సరిపోవడం లేదని ఆవేదన
- వీరంతా నిరసనబాట పట్టే అవకాశం ఉందని హెచ్చరిక

స్విగ్గీ, జొమాటో, ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి సంస్థల్లో పనిచేస్తున్న - మిగతా 2 లో

# ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయండి

- ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్
- ప్రధాని మోదీ జోక్యం చేసుకుని ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలని విజ్ఞప్తి
- యువత హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టీకరణ
- ధర్మేంద్రను తొలగించకుంటే మోదీ రాజీనామా చేయాలన్న ముఖ్యమంత్రి

2లో



నీట్ పేపర్ లీకేజీ వివాదంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణమే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెంటనే స్పందించి

# నీట్‌ను పూర్తిగా రద్దు చేయాలి

- సీఎం విజయ్ నేతృత్వంలోని టీవీకే డిమాండ్
- నీట్ అవకతవకలపై ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలు
- విద్యను ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాకు మార్చాలని టీవీకే డిమాండ్
- రాహుల్ గాంధీ సహా విపక్ష నాయకుల అరెస్టును ఖండించిన టీవీకే



2లో

నీట్ పరీక్షను పూర్తిగా రద్దు చేయాలని ప్రముఖ నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ డిమాండ్ చేసింది. నీట్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో దేశ రాజధాని

## 10 ఏళ్లలో 152 పేపర్ లీక్‌లు ఒక్కరికీ శిక్ష లేదు



- 7.5 కోట్ల విద్యార్థులు ప్రభావితమయ్యారని వ్యాఖ్య
- ఒక్క కేసులోనూ శిక్ష పడలేదని విమర్శ
- విద్యార్థుల డిమాండ్లు సమంజసమేనంటూ మద్దతు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్
- ప్రధాని క్షమాపణ చెప్పాలని రాహుల్ పట్టు

నీట్ ప్రశ్నపత్రాల లీక్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత - మిగతా 2 లో

## ప్రభుత్వానికి సోనమ్ వాంగ్‌చుక్ షరతు దీక్ష విరమణకు సిద్ధం



- ఆమరణ నిరాహార దీక్ష విరమించేందుకు సోనమ్ వాంగ్‌చుక్ సుముఖత
- నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై చర్యలు తీసుకోబోమని హామీ ఇవ్వాలన్న షరతు
- నీట్ వివాదంపై జంతర్ మంతర్ వద్ద కొనసాగుతున్న ఆందోళనలు

నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు నిరసనగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన సామాజిక - మిగతా 2 లో

## మంగళగిరి ప్రజలు భారీ మెజారిటీ ఇచ్చారు

### భారీగా అభివృద్ధి చేస్తా: మంత్రి లోకేశ్



- మంగళగిరి, తాడేపల్లి మండలాల్లో పేదలకు శాశ్వత పట్టాల పంపిణీ
- ప్రజలిచ్చిన భారీ మెజారిటీతోనే అభివృద్ధి పనులు వేగవంతం చేశానన్న లోకేశ్
- మంగళగిరిని మోడల్ నియోజకవర్గంగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయన్న మంత్రి
- రూ.1800 కోట్లతో భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం

మంగళగిరి నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని, రాష్ట్రమంత్రా - మిగతా 2 లో

## 'అమ్మఒడి'తో జగన్ వెన్నుపోటు

### 'తల్లికి వందనం'తో వెలుగులు: కాలవ శ్రీనివాసులు



- ★ తల్లికి వందనం పథకం కింద రెండో ఏడాది నిధులు విడుదల
- ★ 67.47 లక్షల మంది విద్యార్థులకు రూ.10,120 కోట్లు జమ చేశామన్న కాలవ
- ★ ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా ఈ పథకం వర్తిస్తుందని వెల్లడి
- ★ అమ్మఒడితో జగన్ 25 లక్షల మంది విద్యార్థులను మోసం చేశారని ఆరోపణ
- ★ ఈ పథకంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకే అధిక ప్రయోజనమని వ్యాఖ్య

బడుగు, బలహీన వర్గాల పిల్లల ఉన్నత చదువులకు భరోసా ఇస్తూ, కూటమి ప్రభుత్వం - మిగతా 2 లో

# ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు భేటీ

- భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవానికి ఆహ్వానం
- ఢిల్లీలో ప్రధానితో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
- ఆగస్ట్ 1న జరగనున్న కార్యక్రమానికి ప్రభుత్వం భారీ ఏర్పాట్లు
- ప్రత్యేక బాధ్యతలతో నలుగురు ఐఏఎస్ అధికారుల నియామకం
- ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని అంచనా

2లో



ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఆగస్ట్ 1వ తేదీన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం

# ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు భేటీ

మొదటిపేజీ తరువాయి - ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా ప్రధానిని స్వయంగా ఆహ్వానించారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై కూడా ఇరువురు నేతల మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఇవాళ మధ్యాహ్నం ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ అయ్యారు. ముఖ్యమంత్రితో పాటు కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు ఈ సమావేశంలో పాల్గొన్నారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి అత్యంత కీలకమని, దీని ప్రారంభోత్సవానికి తప్పక రావాలని వారు ప్రధానిని కోరారు. మరోవైపు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు నలుగురు సీనియర్ ఐఏఎస్ అధికారులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు పురపాలక శాఖ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర, రాజమండ్రి కమిషనర్ రాహుల్ మీనా, గుంటూరు కమిషనర్ మయూర్ అశోక్‌లు ప్రజా అవసరాలు, పారిశుద్ధ్య వ్యవహారాలు పర్యవేక్షిస్తారు. వీరికి సహకారం అందించేందుకు మరో 26 మంది నాన్-క్యాడర్ అధికారులను కూడా నియమించారు. వీరంతా విజయనగరం జిల్లా కలెక్టర్‌కు రిపోర్ట్ చేస్తూ ఏర్పాట్లను సమన్వయం చేయనున్నారు. విజయనగరం జిల్లాలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్న ఈ 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం' ఉత్తరాంధ్ర ప్రాంతానికి మణిహారంగా నిలుస్తుందని నిపుణులు భావిస్తున్నారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం ఏర్పాటు తర్వాత ఆ ప్రాంతంలో వచ్చిన అభివృద్ధి తరహాలోనే భోగాపురం పరిసరాలు కూడా శరవేగంగా అభివృద్ధి చెందుతాయని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు వేలాదిగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చరిత్రలో నిలిచిపోయేలా ఘనంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

# బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్ట్

మొదటిపేజీ తరువాయి - ముట్టడించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు దూసుకెళ్లడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు వారిని అడ్డుకోవడంతో కార్యాలయం ఎదుటే బైఠాయించి కాంగ్రెస్ శ్రేణులు నిరసన తెలిపాయి. ఢిల్లీలో ప్రధాని మోదీ నివాసం వద్ద రాహుల్ గాంధీ చేపట్టిన ఆందోళనను నిరసిస్తూ బీజేపీ గాంధీభవన్ ముట్టడికి పిలుపునివ్వడం, దానికి ప్రతిగా కాంగ్రెస్ నేతలు బండి సంజయ్ ఆఫీస్ వైపు రావడం ఉద్రిక్తతకు దారితీసింది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు రెండు చోట్లా భారీగా మోహరించారు. మరోవైపు గాంధీభవన్ ముట్టడికి యత్నించిన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టుల సందర్భంగా బీజేపీ శ్రేణులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బీజేపీ కార్యకర్తలు నిరసనకు దిగారు. రాజధాని హైదరాబాద్‌తో పాటు కరీంనగర్‌లో ఒకే రోజు జరిగిన ఈ పోటాపోటీ ఆందోళనలు, అరెస్టులు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర వేడిని రాజేశాయి.

# గిగ్ వర్కర్లు, క్యాబ్ డ్రైవర్ల కష్టాలపై కవిత ఆవేదన

మొదటిపేజీ తరువాయి - లక్షలాది మంది డెలివరీ వర్కర్లు, ఆటో, క్యాబ్ డ్రైవర్ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రోజంతా కష్టపడినా వారికి వచ్చే ఆదాయం కుటుంబ పోషణకు కూడా సరిపోవడం లేదని అన్నారు. గత మూడేళ్లుగా ఛార్జీలు పెంచాలని అడుగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వారి పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. అగ్రిగేటర్ సంస్థలు భారీగా కమీషన్ల కోత విధిస్తూ, అన్యాయంగా రేట్లను నియంత్రిస్తుండటంతో డ్రైవర్లు, డెలివరీ బాయ్స్ ఆర్థిక నష్టాల్లో కూరుకుపోతున్నారని తెలిపారు. గిగ్ వర్కర్లు, డ్రైవర్ల పక్షాన ప్రభుత్వం నిలబడాలని, వెంటనే అగ్రిగేటర్ సంస్థలతో చర్చలు జరిపి ఛార్జీలు పెంచేలా చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం వీరంతా 'వర్క్ బ్రేక్ డౌన్' వంటి నిరసనబాట పట్టే పరిస్థితి తెప్పించకుండా ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. గిగ్ వర్కర్లు చేస్తున్న ఈ న్యాయమైన పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతుగా ఉంటుందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.

# ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయండి

మొదటిపేజీ తరువాయి - తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. యువత హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను బాధ్యతల నుంచి తొలగించలేకపోతే, ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన పదవికి రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. మోదీని గద్దె దించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు తన నియోజకవర్గం నుంచే ప్రతిన బూనుతున్నానని ఆయన వెల్లడించారు. బీజేపీ గాడ్సే వారసత్వానికి ప్రతీక అయితే, కాంగ్రెస్ పార్టీ మహాత్మా గాంధీ సిద్ధాంతాలను పుణికిపుచ్చుకున్న వారసత్వం కలిగిన పార్టీ అని ఆయన వ్యాఖ్యానించారు. నరేంద్ర మోదీ, ధర్మేంద్ర ప్రధాన్ కలిసి ఈ దేశాన్ని దోచుకోవడానికి ప్రయత్నిస్తున్నారని రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో వారిని ఏమాత్రం విజయం సాధించనివ్వబోమని హెచ్చరించారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో వీధుల నుంచి పార్లమెంటు వరకు పోరాటం సాగించి బీజేపీని ఓడిస్తామన్నారు. యువత భవితవ్యంతో, దేశ భవిష్యత్తుతో మోదీ చెలగాటమాడుతున్నారని ఆయన మండిపడ్డారు. నీట్ పరీక్షలో చోటుచేసుకున్న అక్రమాలపై నిరసనలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)తో పాటు ఇతర విపక్షాలు కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. ఈ పరిణామాల వల్ల విద్యార్థులు మానసికంగా, విద్యాపరంగా తీవ్రంగా నష్టపోతున్నారని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థపై ప్రజలకు తిరిగి నమ్మకం కలిగించాలంటే తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలంటూ ఇప్పటికే పలు వర్గాల నుంచి డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. పరీక్షల నిర్వహణలో లోపాలు జరిగాయని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించి, భవిష్యత్తులో సంస్కరణలు చేపడతామని ప్రకటించినప్పటికీ, విపక్షాలు మాత్రం కేంద్ర మంత్రిపై వేటు వేయాల్సిందేనని పట్టుబడుతున్నాయి.

# అలా చేస్తే బ్రిడ్జి లేదా పవర్ ప్లాంట్‌పై దాడి చేస్తాం

మొదటిపేజీ తరువాయి - చర్యలకు దిగితే, ఇరాన్‌లోని వంతెనలను లేదా పవర్ ప్లాంట్‌లను ధ్వంసం చేస్తామని ఆయన హెచ్చరించారు. హార్మూజ్ జలసంధి ద్వారా ప్రయాణించే నౌకలను లక్ష్యంగా చేసుకుంటే, ఇరాన్‌లోని మౌలిక సదుపాయాలపై బాంబుల వర్షం కురిపిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ జలసంధిలో నౌకలపై ఎలాంటి దాడి జరిగినా అమెరికా తీవ్రంగా స్పందిస్తుందని, ఇరాన్‌కు చెందిన కీలక ఆస్తులను లక్ష్యంగా చేసుకుని నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటామని ఆయన తేల్చిచెప్పారు. హార్మూజ్ జలసంధి ప్రాంతంలో సముద్ర భద్రత, అంతర్జాతీయ చమురు సరఫరాలపై ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ నౌకాయానానికి ఆటంకం కలిగించే ఇరాన్ చర్యల పట్ల అమెరికా కఠినంగా వ్యవహరిస్తుందనే సంకేతాలను ఈ హెచ్చరిక ఇస్తోంది. ట్రంప్ వ్యాఖ్యలు ప్రాంతీయ స్థిరత్వం, దౌత్యపరమైన ప్రయత్నాలపై ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ప్రభుత్వానికి సోనమ్ వాంగ్‌చుక్ షరతు దీక్ష విరమణకు సిద్ధం

మొదటిపేజీ తరువాయి - కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్, తన దీక్షను విరమించేందుకు ప్రభుత్వానికి ఒక షరతు విధించారు. ఈ ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై ప్రభుత్వం ఎటువంటి కక్షసాధింపు చర్యలు తీసుకోబోమని హామీ ఇస్తే, తాను దీక్షను విరమించడానికి సిద్ధంగా ఉన్నానని బుధవారం ప్రకటించారు. "ఈ ఉద్యమంలో పాల్గొన్న యువ నిరసనకారులపై ఎటువంటి శిక్షాత్మక లేదా ప్రతీకార చట్టపరమైన చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ రావాలని నేను గౌరవపూర్వకంగా కోరుతున్నాను. న్యాయబద్ధమైన, జవాబుదారీతనం కలిగిన విద్యా విధానం కోసం గళమెత్తడమే వారు చేసిన ఏకైక 'నేరం" అని కేంద్ర మంత్రులు జె.పి. నడ్డా, జితేంద్ర సింగ్‌లకు రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు. నీట్ అక్రమాలపై జవాబుదారీతనం, విద్యా సంస్కరణలు కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసనల్లో భాగంగా వాంగ్‌చుక్ ఈ దీక్షకు పూనుకున్నారు. దీక్ష కారణంగా ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఇప్పటికే ఆసుపత్రికి తరలించారు. అయినప్పటికీ, ఆయన తన పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. సీజేపీ నేతృత్వంలో జరుగుతున్న ఈ ఆందోళనల క్రమంలో పోలీసులతో ఘర్షణలు కూడా చోటుచేసుకున్నాయి. విద్యార్థుల సంక్షేమం, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను ప్రధాన డిమాండ్లుగా ఈ నిరసనలు కొనసాగుతున్నాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కూడా ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించే ఉద్దేశంతోనే వాంగ్‌చుక్ ఈ ప్రతిపాదన చేశారు.

# మంగళగిరి ప్రజలు భారీ మెజారిటీ ఇచ్చారు

మొదటిపేజీ తరువాయి - ఈ నియోజకవర్గం వైపు చూసేలా అభివృద్ధి చేసి చూపిస్తానని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా రెండోరోజైన బుధవారం మంగళగిరి, తాడేపల్లి మండలాలకు చెందిన సుమారు 3 వేల మంది లబ్ధిదారులకు శాశ్వత ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## భారీ మెజారిటీతోనే భారీ అభివృద్ధి

ఈ ఎన్నికల్లో ప్రజలు తనకు 91 వేల ఓట్ల భారీ మెజారిటీ కట్టబెట్టారని, ఆ విజయమే తనకు పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేసేందుకు కొండంత బలాన్ని ఇస్తోందని లోకేశ్ అన్నారు. "మీరిచ్చిన ఈ అఖండ విజయం వల్లే నేను కేంద్రంలోని పెద్దలతో మాట్లాడి నిధులు తీసుకురాగలుగుతున్నా. మంగళగిరి ప్రజలే నా కుటుంబం. ఇక్కడ నాకు సొంత అక్కాచెల్లెళ్లు లేకపోయినా, మీ అందరినీ చూస్తుంటే నా సొంతవారిని చూసినట్లే ఉంటుంది" అని ఆయన భావోద్వేగంగా ప్రసంగించారు.

## ఓటమి నేర్పిన పాఠం.. ప్రజల మనసు గెలిచా

2019 ఎన్నికల నాటి అనుభవాలను లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "అప్పుడు ఇంటి పట్టాల రెగ్యులరైజేషన్‌పై హామీ ఇవ్వమని అడిగారు. కానీ, పూర్తి అవగాహన లేకుండా హామీ ఇవ్వడం సరికాదని చెప్పడంతో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఆ ఓటమి నాలో కసి పెంచింది. అప్పటి నుంచి ఐదేళ్ల పాటు అహర్నిశలు శ్రమించి మంగళగిరి ప్రజల మనసు గెలుచుకున్నా" అని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సొంత నిధులతో ఎన్టీఆర్ సంజీవని క్లినిక్‌లు, తోపుడు బండ్లు, కుట్టు మిషన్లు, పేదల ఇళ్లలో శుభకార్యాలకు సాయం, అంత్యక్రియలకు ఆర్థిక సాయం వంటి 29 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టానని వివరించారు.

## మోడల్ నియోజకవర్గమే లక్ష్యం

మంగళగిరిని దేశంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. నియోజకవర్గంలోని భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం రూ.1800 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కేంద్రం నుంచి ఛాలెంజ్ ఫండ్, రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ నిధులతో ఈ పనులు ప్రారంభిస్తున్నామని చెప్పారు. దీంతో పాటు వంద పడకల ఆసుపత్రి నిర్మాణం, పార్కులు, కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధి, మూసేసిన అన్నా క్యాంటీన్ల పునఃప్రారంభం, పైప్‌లైన్ గ్యాస్ వంటి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. నిడమర్రు స్కూలులో సీటు కోసం ఒక తల్లి తనతో వాదించడం ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన నాణ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల ప్రయాణం

కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తోందని లోకేశ్ అన్నారు. 'తల్లికి వందనం' పథకం కింద అర్హులైన తల్లుల ఖాతాల్లో నేటి నుంచి నిధులు జమ చేస్తున్నామని, 4 వేల రూపాయల పింఛను, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి హామీలను దశలవారీగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి పనిచేయడం వల్లే కేంద్రం నుంచి నిధులు సులభంగా వస్తున్నాయని, నిడమర్రు రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను 12 నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు నందం అబద్ధయ్య, పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 'అమ్మఒడి'తో జగన్ వెన్నుపోటు

మొదటిపేజీ తరువాయి - ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం రెండో ఏడాది నిధులను విజయవంతంగా జమ చేసిందని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఈరోజు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 67.47 లక్షల మంది విద్యార్థుల చదువుల కోసం రూ.10,120 కోట్లను నేరుగా 42.70 లక్షల మంది తల్లుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో ఎలాంటి అవినీతికి తావులేకుండా ఈ ప్రక్రియ పూర్తిచేశామన్నారు.

## ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా వర్తింపు

గత ప్రభుత్వంలో ఒక ఇంట్లో ఒక్కరికి మాత్రమే పథకం వర్తించేదని, దానివల్ల ఇద్దరు, ముగ్గురు పిల్లలున్న నిరుపేద కుటుంబాలు ఇబ్బంది పడ్డాయని కాలవ శ్రీనివాసులు గుర్తుచేశారు. కానీ, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేస్తున్నామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నామని అన్నారు. దీనికి తోడు ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద మనసుతో అదనంగా 17,000 మంది అంగన్‌వాడీల పిల్లలకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేశారని తెలిపారు.

## జగన్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

గత వైసీపీ ప్రభుత్వంపై కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 2019 ఎన్నికల సమయంలో ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ అమ్మఒడి ఇస్తామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక మాట తప్పారని ఆరోపించారు. కేవలం 42 లక్షల మందికే పథకాన్ని పరిమితం చేసి, దాదాపు 25 లక్షల మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వెన్నుపోటు పొడిచారని ధ్వజమెత్తారు. ఐదేళ్ల పాలనలో కేవలం నాలుగుసార్లు మాత్రమే నిధులు ఇచ్చారని, అప్పట్లో బటన్లు నొక్కడం తప్ప లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ కాలేదని విమర్శించారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకే అధిక ప్రయోజనం

ఈ పథకం ద్వారా అత్యధికంగా లబ్ధి పొందుతున్నది బడుగు, బలహీన వర్గాల వారేనని కాలవ గణాంకాలతో సహా వివరించారు. లబ్ధిదారులలో 34.89 లక్షల మంది బీసీ విద్యార్థులు, 13.85 లక్షల మంది ఎస్సీలు, 5,010 మంది ఎస్టీలు, 78,928 మంది మైనార్టీ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం ఏ గ్రామానికి వెళ్లినా, తమ పిల్లలందరికీ తల్లికి వందనం డబ్బులు అందాయని తల్లులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. పేద కుటుంబాల్లో విద్యా వెలుగులు నింపుతున్న సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లకు పేద కుటుంబాల తరఫున ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# 10 ఏళ్లలో 152 పేపర్ లీక్‌లు ఒక్కరికీ శిక్ష లేదు



మొదటిపేజీ తరువాయి - రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశ విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని, దీనివల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. గత పదేళ్లలో 152 ప్రశ్నపత్రాల లీక్‌లు జరిగాయని, దీంతో 7.5 కోట్ల మంది విద్యార్థులు, వారి కుటుంబాలు ప్రభావితమయ్యాయని తెలిపారు. అయితే ఇప్పటి వరకు ఒక్కరికీ శిక్ష పడలేదని విమర్శించారు. ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన రాహుల్, ప్రశ్నపత్రాల లీక్‌లపై నిరసన తెలుపుతున్న విద్యార్థుల డిమాండ్లు పూర్తిగా సమంజసమైనవేనన్నారు. వారి గొంతు నొక్కేందుకు ప్రభుత్వం బలప్రయోగానికి దిగుతోందని ఆరోపించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అవినీతిపరుడు, అసమర్థుడని విమర్శిస్తూ ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాహుల్ మూడు ప్రధాన డిమాండ్లను కేంద్రం ముందు ఉంచారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని, నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకల బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ మొత్తం వ్యవహారంపై ప్రధానమంత్రి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి, కుటుంబాలు రూ.లక్షలు ఖర్చు చేసినా ప్రశ్నపత్రాల లీక్‌ల కారణంగా వారి భవిష్యత్తు దెబ్బతింటోందని రాహుల్ అన్నారు. ఈ పరిస్థితుల్లో సాధారణ కుటుంబాలకు చెందిన విద్యార్థులు నష్టపోతుండగా, ప్రత్యేక అవకాశాలు ఉన్నవారికే ప్రయోజనం చేకూరుతోందని ఆరోపించారు.

## నీట్‌ను పూర్తిగా రద్దు చేయాలి



మొదటిపేజీ తరువాయి - ఢిల్లీలో నిరసనలు వెల్లువెత్తుతున్న తరుణంలో, టీవీకే ఈ డిమాండ్‌ను తెరపైకి తీసుకురావడం ప్రాధాన్యత సంతరించుకుంది. నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలను కేవలం వ్యతిరేకించడమే కాకుండా, ఆ ప్రవేశ పరీక్షను సమూలంగా రద్దు చేయాలని టీవీకే స్పష్టం చేసింది. వైద్య విద్యకు సంబంధించిన అంశాలపై రాష్ట్రాలకు పూర్తి అధికారాలు కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసింది. అధికార పక్షమైన డీఎంకే పేరును నేరుగా ప్రస్తావించకుండా, ఆ పార్టీని లక్ష్యంగా చేసుకుంటూ విమర్శలు గుప్పించింది. "నీట్‌ను రద్దు చేస్తాం" అంటూ తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసం చేయబోమని టీవీకే పేర్కొంది. 2021 అసెంబ్లీ ఎన్నికల సమయంలో, అధికారంలోకి వస్తే నీట్‌ను రద్దు చేస్తామని డీఎంకే ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ టీవీకే ఈ వ్యాఖ్యలు చేసింది. విద్యను రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాలోకి మార్చాలని టీవీకే కేంద్రాన్ని డిమాండ్ చేసింది. నీట్ వ్యవహారంపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టిన కాక్రోచ్ జనతా పార్టీకి విజయ్ నేతృత్వంలోని పార్టీ తన మద్దతును ప్రకటించింది. అదేవిధంగా, రాహుల్ గాంధీతో పాటు పలువురు విపక్ష నేతల అరెస్టును టీవీకే తీవ్రంగా ఖండించింది.


# విద్యార్థుల ఆందోళనల వేళ నీట్ లీక్‌పై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



జాతీయ బాధ్యత అని ఉద్ఘాటించారు. ఇవాళ జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ 'మంగళ్ మిలన్' సమావేశం అనంతరం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేని పటిష్ఠమైన (ఫూల్‌ప్రూఫ్) వ్యవస్థను నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ప్రధాని కోరినట్లు రిజిజు తెలిపారు. చట్టసభల్లో ప్రభుత్వానికి మద్దతుగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు ఐక్యంగా ఉండాలని ప్రధాని కోరారు. అదే సమయంలో ప్రతిపక్షాలు కూడా పార్లమెంటులో నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, దేశ భవిష్యత్తు, యువత సంక్షేమం కోసం ఎంపీలందరిపైనా ఉమ్మడి బాధ్యత ఉందని మోదీ అన్నట్లు రిజిజు వివరించారు. నీట్ కుంభకోణంపై విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నిన్న పార్లమెంటు వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన వందలాది మంది విద్యార్థులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి, లాఠీఛార్జ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నిరుద్యోగ యువతను 'బొద్దింకలతో' పోల్చిన వ్యాఖ్యల నేపథ్యంలో ఏర్పడిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఈ నిరసనలకు నాయకత్వం వహిస్తోంది. నీట్ పేపర్ లీక్ విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వం స్పందించిందని, నిందితుల అరెస్టులకు దారితీసిందని ప్రధాని చెప్పినట్లు రిజిజు వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే తిరిగి పరీక్ష నిర్వహించామని మోదీ నొక్కిచెప్పారన్నారు. మరోవైపు ఈ ఉద్యమానికి మద్దతుగా 21 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు బలవంతంగా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులపై పోలీసుల దమనకాండను చూశాక, ఆసుపత్రి నుంచే తన దీక్షను కొనసాగిస్తానని ఆయన ప్రకటించారు. ఇదిలా ఉంటే.. తమను ప్రభుత్వం చర్చలకు పిలిచిందని, కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో తమ నేతలు సమావేశమై డిమాండ్లతో కూడిన లేఖను సమర్పించారని సీజేపీ తెలిపింది. ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో జరిగిందని అంగీకరించిన నడ్డా, చర్చల ప్రతిపాదన నిరసనకారుల నుంచే వచ్చిందని స్పష్టం చేశారు.

# అరెస్ట్ జరగదని స్పష్టం చేసిన ట్రంప్

మామ్దానీ, సెప్టెంబరులో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశానికి వస్తున్న ఆయనను డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వమే బంధించాలని కోరారు. ఐసీసీ జారీ చేసిన అరెస్ట్ వారెంట్‌ను అమలు చేసే అధికారం కేవలం ఫెడరల్ ప్రభుత్వానికే ఉందని స్పష్టం చేశారు. అయితే అమెరికా పర్యటనలో ఉన్నప్పుడు నెతన్యాహును అరెస్ట్ చేయబోరని అధ్యక్షుడు ట్రంప్ అంతకుముందే తేల్చిచెప్పారు. దీనిపై మామ్దానీ స్పందిస్తూ, నెతన్యాహు పాలస్తీనియన్లపై నరమేధానికి పాల్పడ్డారని, న్యూయార్క్ నగరంలోకి ఆయనకు ఎలాంటి స్వాగతం లేదని తెలిపారు. మరోవైపు ఈ ఆరోపణలను ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం తీవ్రంగా ఖండించింది. అమెరికన్లు లేదా ఇజ్రాయెలీలపై ఐసీసీకి ఎలాంటి అధికార పరిధి లేదని, అది ఒక చెల్లుబాటు లేని న్యాయస్థానమని ఎక్స్ వేదికగా తీవ్రంగా విమర్శించింది.



## ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించిన

### మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి



**మేడిపల్లి, నిజం న్యూస్, జూలై 22 :** మేడిపల్లి డివిజన్ పరిధిలోని పర్వతపురం గ్రామపంచాయతీలో 520 నుండి 526 బూత్‌ల వరకు నిర్వహిస్తున్న సమగ్ర ఓటర్ల సవరణ ( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమాన్ని మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్‌ల వద్ద జరుగుతున్న ఎన్యూమరేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్‌ల పనితీరు, ఓటర్లకు అందుతున్న సేవలను సమీక్షించారు. కార్యక్రమం మరింత సమర్థవంతంగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే ప్రజలు సమగ్ర ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ వివరాలను సరిచూసుకుని ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ముదిగొండ రమేష్, యాసారం నాగేష్, సుదర్శన్ రెడ్డి,ఉదయ్ రాజ్ గౌడ్,కృష్ణ,అజయ్ రెడ్డి,సాయిరాం గౌడ్, బద్దం సాయిరాం రెడ్డి, నటరాజ్, ప్రణయ్, ఏ ఎం సి శ్యామ్ సుందర్ రావ్ , ఆర్ ఓ శ్రీనివాస్ రెడ్డి ,శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ బి ఎల్ ఓ, బి ఎల్ ఏలు తదితరులు పాల్గొన్నారు.

## నల్లచెరువు అభివృద్ధిపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్ష



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూలై 22:** బుధవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్పల్లిలోని నల్లచెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పరిసరాలలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై హైడ్రా అధికారులతోసమీక్ష నిర్వహించారు. ప్రధానంగా చెరువు వద్ద టాయిలెట్లు, నీరు సౌకర్యం, ఇండోర్ స్టేడియం, యోగ కేంద్రం ఏర్పాటు కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒకవేళ నిధుల కొరత ఉంటే తన నిధుల ద్వారా అవసరమైన సదుపాయాల ఏర్పాటుకు సహకరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో నల్లచెరువు అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైడ్రా ఆ పనులను కొనసాగించిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా నల్లచెరువు అభివృద్ధికి కృషి చేస్తున్న హైడ్రా కమిషనర్ తో పాటు అధికారులను ఎమ్మెల్యే అభినందించారు. పెండింగ్లో ఉన్న టాయిలెట్లు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని, దీనిపై హైడ్రా అధికారులు కూడా సానుకూలంగా స్పందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగారావు, జనరల్ సెక్రెటరీ ప్రభాకర్, సీనియర్ నాయకులు తులసిరావు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, హైడ్రా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా బీరంగూడలో కాంగ్రెస్ ఆందోళన




**నిజం న్యూస్ బీరంగూడ ప్రతినిధి, జూలై 22:** విద్యార్థులపై పోలీసుల దాడులకు నిరసనగా ఢిల్లీలో ప్రధాని నివాసాన్ని ముట్టడించే కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ బీరంగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని గుట్ట కమాన్ వద్ద అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బండి రమేష్ సారధ్యంలో లోక్భవనకు కూకట్పల్లి కాంగ్రెస్ నాయకుల భారీ ర్యాలీ




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 22:** చలో లోక్ భవన్ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాంగ్రెస్ శ్రేణులు విద్యార్థుల సమస్యలపై గళం విప్పుతూ ఢిల్లీలో ప్రధానమంత్రి నివాసం వద్ద శాంతియుత ధర్నా నిర్వహించిన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ూ×జజ) పిలుపు మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన "చలో లోక్ భవన్" నిరసన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ నుండి లోక్ భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, టీపీసీసీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సారథ్యంలో కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న రాహుల్ గాంధీ ని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. విద్య, ఉపాధి, యువత భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలను లేవనెత్తే ప్రతి గొంతును అణచివేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం దురదృష్టకరమని విమర్శించారు. దేశంలోని విద్యార్థులు, యువతకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతంగా కొనసాగిస్తుందని బండి రమేష్ స్పష్టం చేశారు.

## "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా సీసీటీవీ కెమెరాల జియో ట్యాగింగ్‌పై సైబరాబాద్ సీపీ సమీక్ష



**నిజం న్యూస్ సైబరాబాద్ జూలై 22:** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా సీసీటీవీ కెమెరాల జియో ట్యాగింగ్, పర్యవేక్షణ, నిర్వహణ, విస్తరణపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్,. అధ్యక్షతన బుధవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయ ఆడిటోరియంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ (ఎస్బీ) డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, నేరాల దర్యాప్తు, కీలక సమాచార సేకరణలో సీసీటీవీ కెమెరాలు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలన్నింటినీ జియో ట్యాగింగ్ చేసి వాటి వివరాలను డిజిటల్ డేటాబేస్‌లో నమోదు చేయాలని, కొత్తగా ఏర్పాటు చేసే ప్రతి కెమెరాను కూడా వెంటనే జియో ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో సీసీటీవీ వ్యవస్థ పర్యవేక్షణ కోసం ప్రత్యేక అడ్మిన్‌ను నియమించి, కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని సూచించారు. పనిచేయని కెమెరాలను వెంటనే మరమ్మతులు చేయించి, ఇప్పటికే ఉన్న కెమెరాలను పోలీసు పర్యవేక్షణ వ్యవస్థతో అనుసంధానం చేయాలని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో "నేను సైతం" కార్యక్రమం ద్వారా మరిన్ని సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా, చాలా చోట్ల మరుగున పడిన డీవీఆర్ (ఐఎ=) ఆధారిత సీసీటీవీ వ్యవస్థలను ఆధునిక ఎన్వీఆర్ (చీఎ=) సాంకేతికతకు అప్‌గ్రేడ్ చేసే అంశంపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. కమిషనరేట్ వ్యాప్తంగా డీవీఆర్ వ్యవస్థలను దశలవారీగా ఎన్వీఆర్ విధానానికి మార్చేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన సాంకేతిక అనుమతులు, మౌలిక సదుపాయాల కల్పన, పోలీస్ స్టేషన్ల నుంచి ప్రధాన కంట్రోల్ సెంటర్ వరకు నెట్‌వర్క్ అనుసంధాన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలోని సీసీటీవీ నెట్‌వర్క్‌ను సెంట్రల్ కంట్రోల్ వ్యవస్థతో అనుసంధానం చేయడం ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ, వీడియో రికార్డింగ్, ఫుటేజీ నిల్వ, అవసరమైన సమయంలో ఆధారాల సేకరణ, విశ్లేషణ మరింత వేగంగా, సమర్థవంతంగా నిర్వహించవచ్చని తెలిపారు. సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసిన వెండర్లు కెమెరాల నిర్వహణ, సాంకేతిక లోపాల పరిష్కారం, సేవల నిరంతర అందుబాటుపై పూర్తి బాధ్యత వహించాలని సీపీ స్పష్టం చేశారు. జియో ట్యాగింగ్ ప్రక్రియ, సాఫ్ట్‌వేర్ వినియోగం, కెమెరాల నిర్వహణపై అధికారులు, సిబ్బంది, వెండర్లకు ప్రత్యేక శిక్షణ, ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించాలని సూచించారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ సీసీటీవీ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడం ద్వారా నేరాలను అరికట్టడంతో పాటు, నేరాల దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచి ప్రజలకు మరింత మెరుగైన భద్రతను అందించవచ్చని డా. ఎం. రమేష్ తెలిపారు. సీసీటీవీ కెమెరాల జియో ట్యాగింగ్, సెంట్రల్ మానిటరింగ్, డీవీఆర్ నుంచి ఎన్వీఆర్ వ్యవస్థకు మార్పు ద్వారా నేరాలపై మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ సాధ్యమవుతుందని, తద్వారా నేరాలు గణనీయంగా తగ్గుముఖం పడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో "నేను సైతం" కార్యక్రమాన్ని మరింత విస్తరించి, నివాస గృహాలు, అపార్ట్‌మెంట్లు, వ్యాపార సంస్థలు, పరిశ్రమలు, విద్యాసంస్థల్లో నాణ్యమైన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి పోలీసులతో అనుసంధానం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల సహకారం, ఆధునిక సాంకేతికత కలిసివస్తే సైబరాబాద్ కమిషనరేట్‌ను మరింత సురక్షితమైన ప్రాంతంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని కమిషనర్ పేర్కొన్నారు.

## ఘనంగా బీరప్పగడ్డ లో ఎస్ ఐ ఆర్ ప్రచార రథాన్ని ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి

### ఉప్పల్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై విస్తృత ప్రచారం

**ఉప్పల్,నిజం న్యూస్, జూలై 22 :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు బీరప్పగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎస్ ఐ ఆర్ ప్రచార రథాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. పేరు నమోదు, పేరు సవరణ, చిరునామా మార్పు, కుటుంబ సభ్యుల వివరాల నమోదు, ఇతర అవసరమైన మార్పులు వంటి అన్ని ప్రక్రియలను ఆగస్టు 3వ తేదీలోగా పూర్తి చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అర్హుడైన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించేందుకు కట్టుబడి ఉందని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజలకు పూర్తి సహకారం




అందించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక ఎస్ ఐ ఆర్ ప్రచార రథం బీరప్పగడ్డ డివిజన్‌తో పాటు ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ కాలనీలు, బస్తీలు, నివాస ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజలకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించనుంది. ప్రతి ఇంటికి చేరుకుని ఓటరు నమోదు, సవరణలు, అవసరమైన పత్రాలు, బి ఎల్ ఓ లను ఎలా సంప్రదించాలి, ఫారాలను ఎలా నింపాలి వంటి అంశాలపై ప్రజలకు ప్రత్యక్షంగా వివరించనుంది. ఈ ప్రచార కార్యక్రమం




ద్వారా ఎలాంటి అపోహలకు తావు లేకుండా, ప్రతి అర్హుడైన ఓటరు తన ఓటు హక్కును కాపాడుకునేలా చైతన్యం కల్పించడం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రతి ఓటరికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సందీప్ భూషణ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా. అల్ల ఆంజయ్య , మొహ్సిన్, రాజశేఖర్, వహీద్, నాగూర్ బాషాలి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా రూ.16.53 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### బీరంగూడ అభివృద్ధికి రూ.9.03 కోట్ల మంజూరుకు ప్రత్యేక కృతజ్ఞతలు: శశిధర్ రెడ్డి

**నిజం న్యూస్ అమీన్పూర్ ప్రతినిధి, జూలై 22:** అమీన్‌పూర్ సర్కిల్-47 పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 16.53 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, బీరంగూడ డివిజన్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 9.03 కోట్లను మంజూరు చేయడం పట్ల మంత్రి వివేక్ వెంకటస్వామికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పటాన్‌చెరు



నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ సూచనలు, సలహాల మేరకు బీరంగూడ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని చెప్పారు. డివిజన్‌లోని అన్ని కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులతో పాటు స్మశానవాటిక అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ మరియు ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి బీరంగూడ డివిజన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి మరిన్ని నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు. త్వరలోనే డివిజన్‌కు మరిన్ని అభివృద్ధి నిధులు వచ్చే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీరంగూడ, అమీన్‌పూర్ ప్రాంతాల అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రులు దామోదర రాజనర్సింహ, గడ్డం వివేక్ వెంకటస్వామి మరియు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్లకు శశిధర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని వేగవంతం చేస్తోంది. బీరంగూడ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తాం" అని శశిధర్ రెడ్డి స్పష్టం చేశారు.

## వెంకట సాయి నగర్ కాలనీ సీసీ రోడ్లకు ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి చొరవ

### కాలనీ సమస్యలపై వినతిపత్రం అందజేసిన కాలనీ అధ్యక్షుడు ఏ. విజయేందర్ రెడ్డి

**నిజం న్యూస్ ఉప్పల్ ప్రతినిధి, జూలై 22:** వెంకట సాయి నగర్ కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లను తక్షణమే మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ కాలనీ అధ్యక్షుడు, ఏ. విజయేందర్ రెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయేందర్ రెడ్డి కాలనీలోని పలు అంతర్గత వీధులు ఇప్పటికీ మట్టి రోడ్లుగానే ఉండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలంలో రోడ్లు పూర్తిగా బురదమయంగా మారి చిన్నారులు, వృద్ధులు, మహిళలు నిత్యావసర పనుల కోసం బయటకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు, ఇతర సేవా వాహనాలు కాలనీలోకి సులభంగా చేరుకోలేని పరిస్థితి నెలకొన్నదని వివరించారు. అదేవిధంగా రోడ్లు సరిగా లేకపోవడంతో దుమ్ము, బురద కారణంగా ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. కాలనీలో నివసిస్తున్న వందలాది కుటుంబాలు సంవత్సరాలుగా సీసీ రోడ్ల కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సమస్యను సానుకూలంగా పరిశీలించి వెంటనే స్పందించారు. కాలనీలో సీసీ రోడ్ల పనులకు సంబంధించిన ప్రతిపాదనలను వేగవంతం చేయాలని కోరుతూ సంబంధిత జోనల్ కమిషనర్‌కు వాట్సాప్ ద్వారా తన సిఫారసు లేఖను పంపించారు. కాలనీ మొత్తం రోడ్లకు సమగ్ర ఎస్టిమేషన్‌ను త్వరితగతిన పూర్తి చేసి, పరిపాలనా అనుమతులు మంజూరు చేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని ఎమ్మెల్యే పేర్కొంటూ, కాలనీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి సీసీ రోడ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసేలా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తానని తెలిపారు. ఈ



కార్యక్రమంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు , ఎండి జాంగిర్ , కాలనీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
గురువారం 23- 07 - 2026


# న్యాయవ్యవస్థలో సంస్కరణలు



ప్రజలు తమకు న్యాయం కావాలన్నా లేదా తమకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలన్నా న్యాయవ్యవస్థను ఆశ్రయిస్తారు. ప్రజాస్వామిక వ్యవస్థలో అంతటి కీలకపాత్ర పోషించే న్యాయవ్యవస్థ కడిగిన ముత్యంలా స్వచ్ఛంగా ఉండాలి. ధర్మాసనాలను అధిష్ఠించే న్యాయమూర్తులు నిఖార్సైన నిజాయితీపరులై ఉండాలి. నిష్పక్షపాతంగా తీర్పులు చెప్పే నియమబద్ధులై ఉండాలి. అనుమానాలకు అతీతంగా సమున్నతంగా నిలవాలి. అప్పుడే న్యాయవ్యవస్థకు అర్థం, పరమార్థం. కానీ, కారణాలు ఏవైతేనేం కాలక్రమంలో కొన్ని అనౌచిత్యాలు దూరిపోయాయి. కొంత మకిలి వచ్చి చేరిందనేది నిర్వివాదాంశం. ఇక్కడ మనకు ప్రధానంగా కనిపించేవి రెండు అంశాలు. ఒకటి, ధనవ్యామోహం, రెండు పదవీ లాలస. వీటి గురించిన ఉదాహరణలు వెతికేందుకు మనం మరీ సుదూర గతంలోకి వెళ్లాల్సిన పని లేదు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంటి ఆవరణలో కాలిపోయిన నోట్ల కట్టల ఉదంతం ప్రస్తుతం సర్వోన్నత న్యాయస్థానం పరిశీలనలో ఉన్నది. కొంతకాలం క్రితం ఓ ప్రధాన న్యాయమూర్తి పదవీ విరమణ అనంతరం రాజ్యసభ సభ్యుడయ్యారు. ఓ హైకోర్టు న్యాయమూర్తి రాజీనామా చేసిన రెండు రోజులకే కేంద్ర పాలకపక్షంలో చేరి ఎంపీగా గెలుపొందారు. వీటిని పూర్తిగా ఇటీవలి కాలపు వ్యవహారాలుగా చూడరాదు. సమీప గతంలో కొంత తీవ్రత పెరిగింది. సందేహాతీతంగా ఉండాల్సిన న్యాయమూర్తుల ప్రవర్తనను ఇలాంటి ఘటనలు ప్రశ్నార్థకం చేస్తున్నాయనడంలో సందేహం లేదు. న్యాయవ్యవస్థ ఈ అపనమ్మకాలను తొలగించేందుకు కొన్ని చొరవలు చేపడుతున్నది. మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా తన పదవీకాలం చివరలో చేపట్టిన చర్యల గురించి ఈ సందర్భంగా ప్రత్యేకంగా చెప్పుకోవాలి. న్యాయమూర్తులు తమ ఆస్తులను వెల్లడించాలని ఎప్పుడో చేసిన తీర్మానం దుమ్ము దులిపి ఆయన అమల్లోకి తెచ్చారు. పాక్షికంగానైనా జాబితా విడుదల అయ్యింది. మిగిలిన వివరాలు త్వరలో వెల్లడవుతాయనే హామీని ఆ జాబితాకు జతచేశారు కూడా. కాగా ఉన్నత న్యాయస్థానాల నియామకాలు, బదిలీలను పర్యవేక్షించే కొలీజియం వ్యవస్థపైనా పారదర్శకత లోపించిందనే విమర్శలు ఎదురవుతున్నాయి. న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడేందుకు రూపొందించిన ఈ వ్యవస్థ విధివిధానాల గురించిన సమాచారాన్ని, ఎంపికలు జరిగిన తీరుతెన్నులను సుప్రీంకోర్టు వెల్లడించడం విశేషం. ఈ చొరవల నేపథ్యంలో ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ సాహసోపేతంగా మరో అడుగు ముందుకువేశారు. రిటైరైన తర్వాత తాను ఎలాంటి పదవులు చేపట్టబోనని ఆయన ప్రతిజ్ఞ చేయడం ముదావహం. అంతేకాకుండా న్యాయమూర్తులు రాజకీయ పదవుల్లో చేరడమనేది వారి తీర్పులపై 'ఇతర ప్రభావాల' గురించిన అనుమానాలు కలిగిస్తుందని ఆయన కుండబద్దలు కొట్టినట్టు ప్రకటించారు కూడా. ఇలా సర్వోన్నత న్యాయస్థానం పారదర్శకత దిశగా అడుగులు వేస్తుండటం ప్రశంసించదగ్గ విషయమే. అయితే ఇవి మాత్రమే న్యాయవ్యవస్థ సచ్ఛీలతకు నూరుశాతం హామీనిస్తాయని చెప్పలేం. ఆదర్శాలు అంతిమ ఫలితాలు సాధిస్తాయా? అనేది సమస్య. రిటైర్మెంట్ తర్వాత న్యాయమూర్తుల వ్యవహార సరళి గురించి రాజ్యాంగం ఏమీ చెప్పకపోవడమే దీనికి కారణం. మాజీ న్యాయమూర్తులు ఏ న్యాయస్థానం ముందూ న్యాయవాదిగా హాజరుకావొద్దని నిషేధించిన 124(7) అధికరణం వారు ప్రభుత్వ పదవులు చేపట్టవచ్చా, లేదా? అనే విషయమై ఏమీ చెప్పలేదు. ఈ సమస్యను ఆదిలోనే గుర్తించిన లా కమిషన్ తన 14వ నివేదిక (1958)లో న్యాయమూర్తులు ప్రభుత్వ పదవులు చేపట్టడంపై పూర్తి నిషేధం విధించాలని సిఫారసు చేసినప్పటికీ అది ఇప్పటిదాకా కార్యరూపం దాల్చలేదు. పోనీ రెండింటి మధ్య చట్టబద్ధంగా 'సబబైన విరామం' (కూలింగ్ ఆఫ్ పీరియడ్) ఏదైనా ఉందా? అంటే అదీ లేదు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా అమెరికాలో ఉన్నత న్యాయస్థానాల న్యాయమూర్తులు పూర్తి జీవితకాలం పదవిలో కొనసాగే సంప్రదాయం అమలవుతున్నది. మన దేశంలోనూ ఈ తరహా మార్పులు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. అదే విధంగా తప్పు చేసిన న్యాయమూర్తులపై చర్యలు తీసుకునే విషయంలో పైస్థాయి, కింది స్థాయి వారి విషయంలో భారీగా తేడాలున్నాయి. స్థానిక న్యాయస్థానాల జడ్జీలపై చర్యలకు ఎలాంటి ఆటంకాలు లేనప్పటికీ ఉన్నత న్యాయస్థానాల జడ్జీలపై చర్య ఎంత సంక్లిష్టంగా ఉంటుందో మనకు ఇటీవలి కాలంలో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఉదంతంతో మరోసారి అనుభవంలోకి వచ్చింది. ఈ సమస్యలన్నీ కూడా సంస్కరణల ఆవశ్యకతను ఎత్తిచూపుతున్నాయి. ఇందుకు న్యాయవ్యవస్థ, శాసనవ్యవస్థ సమన్వయంతో వ్యవహరించాలి. న్యాయవ్యవస్థ విశ్వసనీయత పెంచేందుకు చీఫ్ జస్టిస్ గవాయ్ తొలి అడుగు వేయడం అభినందనీయం.

# ఆల్విన్ కాలనీలో వన్ డే-వన్ వార్డ్ కార్యక్రమం: అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ ఆదేశాలు





**నిజం న్యూస్ శేరిలింగంపల్లి ప్రతినిధి, జూలై 22:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1 జరిగిన వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా కాలనీలలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఐఏఎస్ అధికారి జి. సృజన, జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, డీసీ చాముండేశ్వరి, తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జవీజ పలు విభాగాల అధికారులు , కాలనీల రేసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సమీక్షా సమావేశం జరిపినగౌరవ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గౌరవ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా కాలనీల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో జవీజ అధికారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించుకోవడం జరిగినది.కాలనీల వాసులు పలు సమస్యలను చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులను కమిషనర్ దృష్టికి , నా దృష్టికి తీసుకురావడం జరిగినది అని గౌరవ చైర్మన్ గాంధీ తెలియచేసారు. కాలనీల సమస్యలను ప్రథమ ప్రాధాన్యత గా తీసుకొని త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని, పనులలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని గౌరవ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి లోనీ రోడ్లు, డ్రైనేజీ , విధి దీపాలు, మంచి నీటి వంటి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని, పార్క్ లను అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో సుందర శోభిత వనంలు గా తీర్చిదిద్దుతామని, ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేస్తామని , పిల్లలు, వృద్ధులు సేద తీరడానికి అనువుగా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తామని, కాలనీలలో ప్రజలకు చక్కటి ఆహ్లాదకమైన ,ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని గౌరవ చైర్మన్ గాంధీ తెలియచేసారు అదేవిధంగా ఆల్విన్ కాలనీ వార్డ్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన గారి తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, సీసీ రోడ్ల కు నిదులు మంజూరి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని గౌరవ చైర్మన్ గాంధీ కోరారు. వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని అసంపూర్తిగా మిగిలిపోయిన నాలల విస్తరణ పనులు చేపట్టాలని, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, పార్క్ ల అభివృద్ధి సుందరీకరణ చేపట్టాలని, పనులలో ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి కాలనీ లో పార్క్ లను అభివృద్ధి చేయాలని ,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని గౌరవ చైర్మన్ గాంధీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేస్తామని, ఆల్విన్ కాలనీ వార్డ్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తానని గౌరవ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రతి కాలనీలో ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత ను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, వర్షపు నీటి ని ఒడిసి పట్టుకోవాలని, ఇంటి ఆవరణ ప్రాంతంలో ఇంకుడు గుంత ను ఏర్పాటు చేసుకొని ప్రతి కాలనీ కి ఆదర్శంగా నిలవాలని ఒక సామాజిక బాధ్యత గా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని , మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడి చేత పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య ఆటో సిబ్బందికి అందచేయాలని, పారిశుధ్య సిబ్బంది కాలనీలలో పేరుకుపోయిన చెత్త చెదరం ,మట్టి కుప్పలను ఎప్పటికప్పుడు తొలగించాలని, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంను అందించాలని గౌరవ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జవీజ ఇంజనీరింగ్ విభాగం అధికారులు. టౌన్ ప్లానింగ్ విభాగం, జలమండలి విభాగం, నాయకులు ,కార్యకర్తలు, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మనసా ఎటులోర్తునే..



"రేపు ఎండాకాలం సెలవుల్లో బదరీనాథ్ వెళ్దామనుకుంటున్నా.. నువ్వు కూడా వస్తావా?" కేశవ్ అడిగాడు రాఘవని.సాయంత్రం ఆరు గంటలప్పుడు వాళ్లిద్దరూ వాళ్ల ఇళ్లకు దాపులో ఉన్న పార్కులో కబుర్లు చెప్పుకొంటూ నడుస్తున్నారు. రోజూ ఓ గంటసేపు కాలక్షేపం. సంతోషాలు, కష్టాలు పంచుకుంటారు. దాదాపు నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న కార్యక్రమం అది. ఏడవుతుండగా ఇళ్లకు వెళ్తారు. జనవరి మాసం. చలి తగ్గలేదు. అందునా ఈ సంవత్సరం మరింత ఎక్కువగా ఉన్నట్లనిపిస్తోంది. ఇద్దరూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. కేశవ్ తెలుగు, రాఘవ సైన్స్ సబ్జెక్టులు బోధిస్తారు. ఐదు సంవత్సరాల క్రితం ఒకేసారి చేరారు. ఒకరికొకరు ఆకర్షితులై త్వరలోనే ఆత్మీయ మిత్రులయ్యారు. నివాసం ఒకే బస్తీలో. అనే అధైర్యం కూడా పీడిస్తున్నది' అని. మనసులోని ఆ కోరిక నెరవేరకుండానే ఆయన వెళ్లిపోయారు. కన్నకొడుకుగా దానిని నిర్వర్తించి ఆయన ఆత్మకు తృప్తి కలిగించాలనేది నా ఆశ!". . భార్యను తీసుకొని వెళ్దామన్నా.. పిల్లవాడు పసివాడు. అందుకే ఒక్కడే వెళ్దామనుకున్నాడు."తోడుగా నువ్వు వస్తానంటే నాకు ధైర్యంగానూ, ఆనందంగానూ ఉంటుంది!" అన్నాడు రాఘవతో."వస్తాను కానీ, నేనక్కడ చేయాల్సిన కర్మకాండలేవీ లేవు. లక్ష్మీనారాయణున్ని దర్శించుకోవటం, హిమాలయాల అందాల్ని ఆస్వాదించటం.. అంతే!"

అతడి తండ్రి పదిహేను సంవత్సరాల క్రితం ఒకరోజు ఇంటినుండి వెళ్లిపోయాడు. ఎక్కడికి వెళ్లాడో తెలియదు. ఎక్కడున్నాడో తెలియదు. అసలు బతికి ఉన్నాడో లేదో కూడా తెలియదు."నీ అంగీకారం నాకు చాలా ఆనందం కలిగిస్తున్నది రాఘవా! ఇక ఆ ప్రయత్నంలో ఉంటాను. అక్కడ నిర్వర్తించాల్సిన కార్యక్రమాలకు ఎప్పుడు బావుంటుందో చూస్తాను!" అన్నాడు మిత్రుడి చేతిని అందుకుంటూ. బావగారి ఫోటోను వారి ఆఫీసులో పెట్టారు.బావగారు తన వివరాలను ఎన్నిసార్లు అడిగినా చెప్పకపోవడంతో.. వారూ ఆయనకు కావాల్సిన వారికి ఆ విషయాన్ని తెలియజేయ లేకపోయినట్లుగా చెప్పారు.బావగారి ఫోటో చూసి నేను గుర్తించటంతో.. నన్ను ఆ విషయాన్ని మీకు తెలియబరచమని కోరారు. నీ సోదర సమానుడు, రామబ్రహ్మం.' కొడుకు చదువుతున్న ఆ ఉత్తరంలోని విషయాన్ని వింటూనే.. సుభద్ర ఘొల్లుమన్నది. కేశవ్ కూడా ఆ సాయంత్రం పార్కులో కలిసినప్పుడు విషయం తెలుసుకుని ఎంతగానో బాధపడ్డాడు."జరిగింది బాధాకర విషయమే! కానీ, ఇదే సమయంలో నువ్వు బదరీనాథ్ బయల్దేరటం యాదృచ్ఛికం. ఎలాగూ నీ చేతులమీదగా ఆయన్ను సాగనంపలేక పోయావు. ఇప్పుడు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆ పవిత్ర స్థలంలో తర్పణాలు విడిస్తే.. అంతదూరం వెళ్లిన శ్రమకూ ఫలితం దక్కుతుంది. అటు ఆయనకూ పుణ్యగతులు ప్రాప్తిస్తాయి!"

రాఘవ క్షణం కూడా ఆలస్యం చేయలేదు."నేను అక్కడ ఎలాంటి కార్యక్రమాలనూ నిర్వర్తించనని ముందే చెప్పాను. చేయకపోవటమే కాదు, చేయాలని అనుకోవటమూ నాకు ఇష్టంలేదు!" అన్నాడు కంఠం హెచ్చించి మన భోజనం మీకు ఇక్కడ హోటళ్లలో దొరకదు!"భోజనాలైన తరువాత, వాళ్లకిచ్చిన మేడమీద గదిలో కూర్చుని.. కేశవ్ చెప్పిన గతించిన వారి పెద్దల వివరాలను గోత్రనామాలు సహా ఓ కాగితం మీద రాశాడు. "అక్కడి కార్యక్రమం మీరే నిర్వహిస్తారా?" కేశవ్ అడిగాడు."లేదండీ.. దానికి ప్రత్యేకంగా వేరే పురోహితుడు ఉన్నారు.అక్కడికి రాత్రి వచ్చిన బస్సు తిరిగి వెళ్లేందుకు రెడీగా ఉన్నది. చలికి తట్టుకోవాలి అన్నట్లుగా స్వెటర్ తొడుక్కుని, మంకీ క్యాపులు పెట్టుకున్నారు ఇద్దరూ."దేవుళ్లమీద నమ్మకం లేదా అంటే నమ్మలేను. నాతోపాటు దేవుళ్లందరినీ భక్తితో దర్శించుకున్నావు.

"ఎవరతను?" మనసులో రూపు ఏర్పరుచుకుంటున్న అనుమానం అతడిలో ఆరాటాన్ని పెంచసాగింది. "రోజూ వచ్చే పనిమనిషి ఆరోగ్యం బాగోలేక.. పన్నెండేళ్ల కూతురుని పంపింది. ఇంట్లో అతడు తప్ప ఎవరూ లేరు. తెలిసీ తెలియని వయసులో ఉన్న ఆ అమ్మాయిని అదునుచూసి కాటేశాడు అతడు. అందునా ఆ పిల్ల ఎవరికీ బాధను చెప్పుకోలేని మూగది. ఇంటికి పరుగెత్తుకెళ్లి ఏడుస్తూ తల్లికి సైగలతో చెబితే ఆమె అర్థం చేసుకుని.. పదిహేను సంవత్సరాలుగా నిజాన్ని మింగలేక, కక్కలేక నాలో నేనే కుమిలిపోవటానికి అలవాటుపడ్డ నన్ను.. మా బంధువునుండి వచ్చిన ఉత్తరం మరింత కుంగదీస్తూ, అడకత్తెరలో పెట్టి నొక్కసాగింది. నీ ముందు ఇంకెన్నాళ్లీ దాగుడుమూతలు!" చటుక్కున ముఖాన్ని రెండు చేతులలో దాచుకున్నాడు.అయ్యో.. తెరుచుకున్న మిత్రుడి మనసును చూడలేనట్లుగా తలవంచుకున్నాడు కేశవ్."గరుడపురాణంలో చెప్పినదంతా నిజమే అయితే అతడు నరకానికి వెళ్లి అక్కడ ఆ శిక్షలన్నీ అనుభవించక తప్పదు!" అతడి కళ్లు కోపంతో నెత్తుటి ముద్దలు అవుతున్నాయి."ఆ అమ్మాయి బతుకేకాదు.. మా జీవితాలూ ముక్కలయ్యాయి. తెలిసినవారి దృష్టిలో హీనచరితులమయ్యాం. వారి చీదరింపులకు గురయ్యాం. బతకటానికి అమ్మ అడ్డమైన చాకిరీ చేసింది. వడియాలు పెట్టింది, అప్పడాలు ఒత్తింది, కూరలు వండింది.. వాటిని నేను సంచుల్లో పెట్టుకుని ఇంటింటికీ తిరిగి అమ్మాను. మొదట్లో కొన్ని ఇళ్లల్లో వాకిళ్లు ఊడ్చి, అంట్లు తోమింది కూడా! వాళ్లు ఇచ్చిన చద్ది పదార్థాలను తెచ్చుకుని నాకు పెట్టి.. మిగిలింది తను తిన్నది. ఈ స్థితికి కారణం నాన్న అని గర్వంగా చెప్పుకోవాల్సిన ఆ మగవాడు కాదా.. నరకంలో అన్ని విధాలా శిక్షలు అనుభవించటానికి అర్హుడైన అతడిని నేనెందుకు కాపాడాలి? ఎందుకు రక్షించాలి?" ఆవేశంతో ఊగిపోతున్నాడు రాఘవ. అతడి చేతిమీద చేయి వేశాడు కేశవ్ అనునయిస్తున్నట్లుగా. మరుక్షణంలోనే అతడి మనసులో భారతంలోని ఓ పద్యం మెదిలింది.తనువున విరిగిన యలుగుల ననువున బుచ్చంగవచ్చు నతినిష్ఠురతన్ మనమున నాటిన మాటలు విను మెన్ని యుపాయములను వెడలునె యధిపా?


మిత్రుడి ముఖంలోకే స్తబ్ధుగా చూస్తూ ఉండిపోయాడు కేశవ్. శరీరానికి తగిలిన గాయాలకు చికిత్స చేసుకుని ఆ మనిషి విముక్తి పొంది ఉండవచ్చు కానీ.. జీవించి ఉన్న ఈ మనిషి తన మనసుకు కలిగిన గాయంనుండి ఎప్పటికి కోలుకోగలిగేనో.. . ఆమె జీవితంలో వెలుగును అతిహేయంగా చిదిమి.. చీకటితో నింపివేయటం భరించగలిగే విషయమేనా? అలాంటి మనిషి చస్తే శాస్త్రాలు చెబుతున్నాయంటూ వారసులు మాసికాలూ, తద్దినాలతో అతడి ఆత్మకు ఆహారం పెట్టటం సమంజసమా? అతడికి సద్గతులు కలగాలని, స్వర్గానికి పంపాలని ప్రయత్నించటం సమంజసమా? పి.ఎస్. నారాయణ మానసిక విశ్లేషణతో కూడిన రచనలు చేయడంలో రచయిత పి.ఎస్. నారాయణ దిట్ట. అలాంటి రచనే.. 'మనసా ఎటులోర్తునే'. ఈయన స్వస్థలం గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలోని చినకాకాని. 30 ఏళ్లపాటు కేంద్ర ప్రభుత్వ సంస్థ ఐడీపీఎల్‌లో వివిధ స్థాయిల్లో ఉద్యోగం చేశారు. 1993లో సీనియర్ ఎకౌంట్స్ ఎగ్జిక్యూటివ్‌గా స్వచ్ఛంద విరమణ చేశారు. 28 ఏళ్ల క్రితం రచనా వ్యాసంగం మొదలుపెట్టారు. ఇప్పటివరకూ 350కి పైగా కథలు, 50 నవలలు రాశారు. వీటిలో మానసిక విశ్లేషణతోపాటు సస్పెన్స్‌తో కూడిన ధారావాహికలూ ఎన్నో ఉన్నాయి. వీటిలో పలు కథలు కన్నడ, తమిళ భాషలలోకి అనువాదమయ్యాయి. వివిధ సాహితీ సంస్థలు, పత్రికలు నిర్వహించిన పోటీల్లో.. ఈయన రాసిన కథలు, నవలలు.. బహుమతులు గెలుపొందాయి. నమస్తే తెలంగాణ ముల్కనూరు సాహితీ పీఠం నిర్వహించిన కథల పోటీ 2023-24లో 'మనసా ఎటులోర్తునే..' రూ.3వేల బహుమతికి ఎంపికైంది.

# ఆర్థిక వెలుగుల వెనుక అసలు నిజం



2025లో జపాన్‌ను దాటి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని ఇటీవల ఐఎంఎఫ్ ప్రకటించింది. అయితే, ఈ అంచనా సగటు భారతీయుడి జీవన వాస్తవాలను కప్పిపుచ్చినప్పటికీ, దాన్ని విస్మరిస్తూ దేశంలోని ఓ వర్గం మీడియా సంబురాల్లో మునిగిపోయింది. భారత్ ఇప్పటికే జపాన్‌ను దాటేసిందని గతవారం నీతిఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ చేసిన వ్యాఖ్యలనూ కొన్ని చానళ్లు ఈ సందర్భంగా ఉటంకించాయి. అయితే, నీతి ఆయోగ్ సభ్యుడు అర్విండ్ వీరమణి సహా పలువురు ఆర్థిక నిపుణులు ఈ వాదనను తోసిపుచ్చారు. ఐఎంఎఫ్ అంచనా ప్రధాని మోదీ 2047 విజన్‌లో భాగమని పలు మీడియా సంస్థలు ఈ సందర్భంగా పేర్కొన్నాయి. అయితే, ఈ అంచనాపై అనుమానాలు వ్యక్తం చేసినవారిని కొన్ని చానళ్లు ఆపరేషన్ సిందూర్ తర్వాత కాల్పుల విరమణను ప్రశ్నించిన సంశయవాదులతో పోల్చాయి. ఈ సందర్భంగా ఒక వింత పోలిక కూడా తెరపైకి వచ్చింది. అదేమిటంటే.. 'సంతోష సూచీలో భారత్ కంటే పాకిస్థాన్ మెరుగైన స్థానంలో ఉంది. ఎందుకంటే, ప్రతి విజయంపై అనుమానం వ్యక్తంచేసే, విమర్శించే వ్యక్తులు మన దేశంలో ఉన్నారు. కానీ, దాయాది దేశ ప్రజలు అలా కాదు. యుద్ధంలో ఓడినా వారు సంతోషంగా ఉంటారు'.ఐఎంఎఫ్ అంచనాను ప్రధాని ఆర్థిక విధానాలకు ఆపాదిస్తూ.. 'మోదీ ఆర్థిక విధానం భారత్‌ను ముందుకు తీసుకెళ్తున్నది' అని పలు మీడియా సంస్థలు శీర్షికలు వెలువరించాయి. కొంతమంది టీవీ యాంకర్లు 'ఇది గొప్ప విజయం' అని జబ్బలు చరుచుకున్నారు. 'భారతదేశం సూపర్ పవర్'గా అవతరించిందని కూడా కొన్ని చానళ్లు ప్రసారం చేశాయి. అదీ చాలదన్నట్టు 'జపాన్‌ను భారత్ ఓడించింది' అని మరికొందరు దుందుడుకు టీవీ యాంకర్లు తీర్మానించేశారు. భారత్ సూపర్ పవర్‌గా అవతరిస్తున్నదని చెప్పేందుకు ఇది సూచిక అని పలు హిందీ పత్రికలు రాసేశాయి. అయితే, చాలా తక్కువ మీడియా సంస్థలు మాత్రమే ఐఎంఎఫ్ ఏం చెప్పిందనే వాస్తవాన్ని ప్రజలకు వివరించే ప్రయత్నం చేశాయి. సగటు భారతీయుడి కోణంలో తలసరి ఆదాయం, మానవాభివృద్ధి సూచీ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని వాస్తవాలను ప్రజల ముందుంచాయి. ఉదాహరణకు భారత్ తలసరి జీడీపీ ఇప్పటికీ 2,500 డాలర్లలోపు మాత్రమే. ప్రపంచ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన దేశాల్లో ఇదే అత్యల్పం. మన దేశంలో శిశు మరణాల రేటు 24.5. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన ఐదు దేశాల్లో ఇదే అత్యధికం. భారత్‌లో 93.3 శాతం ప్రజలు మాత్రమే స్వచ్ఛమైన నీటిని పొందగలుగుతున్నారు (ఇది కూడా అత్యల్పమే). దేశంలోని 78 శాతం మందికి మాత్రమే సురక్షితమైన పారిశుద్ధ్య వసతి అందుబాటులో ఉంది. సంతోష సూచీలో భారత్ 118వ స్థానంలో ఉంది. ఈ విషయంలో ఇతర టాప్ ఆర్థిక వ్యవస్థలు గల దేశాలతో పోలిస్తే భారత్ చాలా వెనుకబడి ఉన్నది. 2010 నుంచి 2023 వరకు భారత ప్రధాన ఆర్థిక సూచికలు తలసరి జీడీపీ, మానవాభివృద్ధి సూచీ, శిశు మరణాల రేటు తదితర అంశాల్లో ఇతర దేశాలతో పోల్చి చూస్తే విశ్లేషణలు ఇలా ఉన్నాయి. అయితే, ఇందులో వియత్నాం, కామెరూన్, సూడాన్ దేశాల వివరాలు కూడా ఉన్నాయి. ఎందుకంటే, 2010లో ఈ దేశాల తలసరి జీడీపీ భారత్‌తో సమానంగా ఉన్నది.

## దంతాలు విపరీతమైన నొప్పిగా ఉన్నాయా..?
# ఈ ఇంటి చిట్కాలను పాటించండి..!



దంతాల నొప్పి అనేది సహజంగానే చాలా మందికి తరచూ వస్తుంటుంది. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. దంత క్షయం, చిగుళ్ల వ్యాధి, విరిగిన దంతాలు లేదా ఇన్‌ఫెక్షన్ వంటి కారణాల వల్ల దంతాల నొప్పి వస్తుంది. కొందరికి నొప్పి తక్కువగా ఉంటుంది. ఇంకొందరికి నొప్పి భరించలేనంతగా ఉంటుంది. దంతాల నొప్పి ఉంటే ఏ ఆహారాలను కూడా తినలేకపోతుంటారు. అయితే సాధారణ దంతాల నొప్పి అయితే పలు ఇంటి చిట్కాలను పాటిస్తే తగ్గిపోతుంది. అదే దంత క్షయం, ఇన్‌ఫెక్షన్, విరిగిన దంతాల వల్ల నొప్పి వస్తుంటే మాత్రం కచ్చితంగా డెంటిస్ట్‌ను కలవాల్సి ఉంటుంది. సాధారణ దంతాల నొప్పిని తగ్గించుకునేందుకు పలు ఇంటి చిట్కాలు అందుబాటులో ఉన్నాయి. అవేమిటంటే..

**ఉప్పు నీళ్లు..**

అర టీస్పూన్ ఉప్పును ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో వేసి బాగా కలిపి నోట్లో పోసుకుని పుక్కిలించాలి. ఇలా రోజులో వీలున్నన్ని సార్లు చేస్తుంటే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉప్పు నీళ్లను పుక్కిలించడం వల్ల ఇది సహజసిద్ధమైన డిసిన్‌ఫెక్టెంట్‌గా పనిచేస్తుంది. దంతాల మధ్యలో చిక్కుకుని నొప్పికి కారణం అయ్యే ఆహార పదార్థాల అవశేషాలను తొలగిస్తుంది. దీంతో వాపు తగ్గి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఒక శుభ్రమైన వస్త్రంలో కొన్ని ఐస్ క్యూబ్స్ వేసి బాగా చుట్టి కోల్డ్ ప్యాక్‌ను తయారు చేయాలి. దీన్ని సమస్య ఉన్న చోట బయటి వైపు దవడ లేదా బుగ్గపై పెట్టాలి. కనీసం 15 నుంచి 20 నిమిషాల పాటు ఇలా చేయాలి. రోజులో ఇలా వీలున్నన్ని సార్లు చేస్తుంటే దంతాల నొప్పి తగ్గిపోతుంది. చల్లదనం వల్ల రక్త నాళాలు కుచించుకుపోతాయి. దీంతో వాపు తగ్గుతుంది. నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**లవంగాలు..**

లవంగాల నూనెను 2 లేదా 3 చుక్కలు ఒక కాటన్ బాల్‌పై వేసి దాన్ని నేరుగా నొప్పి ఉన్న దంతంపై పెట్టాలి. దీన్ని కొన్ని నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత తీసేయాలి. ఇలా రోజులో వీలున్నన్ని సార్లు చేయాలి. లవంగాల నూనెలో యూజినాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ సెప్టిక్, అనస్థెటిక్ గుణాలను కలిగి ఉంటుంది. నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. వాపును తగ్గిస్తుంది. లవంగాల నూనెకు బదులుగా నేరుగా లవంగాలనే ఉంచవచ్చు. 1 లేదా 2 లవంగాలను నొప్పి ఉన్న దంతంపై పెట్టాలి. కొద్దిగా ఉమ్మి వచ్చే వరకు ఉండాలి. అనంతరం లవంగాలను కొద్దిగా కొరకాలి. దీంతో లవంగాల్లో ఉండే మిశ్రమం బయటకు వస్తుంది. ఇది దంతాలపై చేరుతుంది. ఈ సమయంలో లవంగాలను 30 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఇదే స్టెప్స్‌ను రిపీట్ చేస్తుండాలి. దీని వల్ల కూడా దంతాల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**వెల్లుల్లి..**

ఒక వెల్లుల్లి రెబ్బను దంచి మెత్తగా చేసి దాన్ని నేరుగా నొప్పి ఉన్న దంతంపై అప్లై చేయాలి. అందులో కొద్దిగా ఉప్పు కూడా కలుపుకోవచ్చు. కొన్ని నిమిషాల పాటు అలాగే ఉంచి తీసేయాలి. తరువాత నోటిని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేస్తుంటే దంతాల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. వెల్లుల్లిలో సహజసిద్ధమైన యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి హానికర బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. దీంతో వాపు తగ్గి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. వాడిన పెప్పర్ మింట్ టీ బ్యాగ్‌ను తీసుకుని చల్లారిన తరువాత దాన్ని నొప్పి ఉన్న దంతంపై 20 నిమిషాల పాటు ఉంచాలి. పెప్పర్ మింట్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. ఇలా పలు ఇంటి చిట్కాలను పాటిస్తే దంతాల నొప్పి నుంచి బయట పడవచ్చు.

# అందులోనూ అనారోగ్యమే!



పర్యావరణానికి హానికరం కాదని చెబుతున్న 'బయోడీగ్రేడబుల్' ప్లాస్టిక్.. మానవ ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నదట. ముఖ్యంగా పేగులకు హానికలిగించే 'మైక్రోప్లాస్టిక్'ను విడుదల చేసి.. జీవక్రియను దెబ్బతీస్తున్నదట. తాజాగా, అమెరికా-చైనా పరిశోధకులు నిర్వహించిన ఓ అధ్యయనం ఈ విషయాలను వెల్లడించింది. బయోడీగ్రేడబుల్ ప్లాస్టిక్ తయారీలో ఎక్కువగా 'పాలీలాక్టిక్ యాసిడ్'ను వినియోగిస్తారనీ, ఇది 'మైక్రోప్లాస్టిక్'ను విడుదల చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఈ మైక్రోప్లాస్టిక్ కణాలు దీర్ఘకాలంలో మెటబాలిజంపై ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలుకలలో నిర్వహించిన వివిధ పరిశోధనల్లో ఈ ప్లాస్టిక్ కణాలు పేగులను దెబ్బతీసి.. వాటి జీవక్రియలనూ మార్చినట్టు కనుగొన్నారు. కొన్ని పరిశోధనల ప్రకారం.. సగటున ప్రతివ్యక్తి ఏటా తనకు తెలియకుండానే 39,000 నుంచి 52,000 మైక్రోప్లాస్టిక్ కణాలను తీసుకుంటున్నాడట. ఇక గాలిద్వారా శరీరంలోకి వెళ్లేవాటినీ కలుపుకొంటే.. ఆ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. ఇప్పటికే.. మనుషుల రక్తం, కాలేయం, ఊపిరితిత్తులతోపాటు తల్లి పాలలోనూ మైక్రోప్లాస్టిక్ కనుగొన్నట్లు వెల్లడించారు. ఇవి మానవుల్లో జీవక్రియను ప్రభావితం చేస్తాయనీ, రోగనిరోధక వ్యవస్థను దెబ్బతీస్తాయనీ పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి, బయోడీగ్రేడబుల్ అయినప్పటికీ.. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని సూచిస్తున్నారు. వాటికి ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని చెబుతున్నారు.

Ho no:LIG-32,, Ph No:- 9247842354, 9059207979,near water tank, Bharat Nagar colony, moos-apet, Hyderabad, pin code 500018.